Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

శుక్రవారం 28-11-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :178 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## దివ్యాంగులకూ..

### ఎస్సీ/ఎస్టీ లాంటి కఠిన చట్టం అవసరమే!



2లో

## - సుప్రీం కోర్టు

**ఆన్‌లైన్ కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత తీసుకోవాలిగా..!**

సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్ పై ఎవరో ఒకరు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. వ్యక్తులు సొంతంగా ఛానళ్లు

2లో

## ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు

చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపాదించడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా పౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే.. వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా?

పేజి 2లో

## రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా

### తెలంగాణ రైజింగ్-2047 పాలసీ: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీ డాక్యుమెంట్‌లో కనిపించాలన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని 3 రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలన్నారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ , పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ , రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ గా విభజించుకోవాలని సూచించారు. ఈ మూడు రీజియన్లలో ఎక్కడ ఎలాంటి అభివృద్ధి చేయాలో డాక్యుమెంట్‌లో పొందుపరచాలన్నారు. వాస్తవిక దృక్పథం కనిపించేలా డిజైన్లు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, యువతకు మెరుగైన ఉపాధి లక్ష్యంగా అందరికీ సమాన అవకాశాలు, సమీకృత అభివృద్ధే లక్ష్యంగా రానున్న 22 ఏళ్లకు భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం చెప్పారు. వైద్యం, విద్య, టెక్నాలజీ, జీసీసీలు, ఫార్మా, అగ్రికల్చర్‌తో పాటు వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు , స్టార్టప్, MSMEలు, టూరిజం, ఎగుమతులు వంటి రంగాలు రానున్న రెండు దశాబ్దాల్లో ఆర్థిక వృద్ధికి కీలక రంగాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, సులభతర అనుమతులు , గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు రాష్ట్రాన్ని పెట్టుబడిదారుల మొదటి గమ్యస్థానంగా నిలబెట్టనున్నాయన్నారు. ఈ బలాలే పునాదిగా మరింత పెట్టుబడులను ఆకర్షించే విధంగా విజన్ డాక్యుమెంట్ ఉండాలని సీఎం సూచించారు.

మూసీ పునరుజ్జీవం, హైదరాబాద్‌లో 2,959 చెరువులు, పార్కులు, అటవీ ప్రాంతాలను వాటి పూర్వ స్థితికి తీసుకురావడంతో పాటు.. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన రోడ్లు, సౌర విద్యుత్ వెలుగులతో విలేజ్ 2.0 లక్ష్యంతో పనిచేసేలా ప్రణాళిక చేసినట్లు అధికారులు వివరించారు. రీజినల్ రింగ్ రోడ్డు, హై-స్పీడ్ మొబిలిటీ కారిడార్లు, రీజినల్ రింగ్ రైల్, నాలుగు ఇండస్ట్రియల్ కారిడార్లు, 11 రేడియల్ రోడ్లు, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, కొత్తగూడెంలలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును డాక్యుమెంట్‌లో వివరించనున్నట్లు తెలిపారు.

## బంగాళాఖాతంలో 'దిత్వాహ్' తుపాను.. పలు జిల్లాలకు భారీ వర్ష సూచన



2లో

## బెడిసి కొట్టిన వీరన్న స్కెచ్.. నిందితులను పట్టించిన బొలెరో



2లో

## తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసు.. తితిదే జీఎం సుబ్రహ్మణ్యం అరెస్ట్



తిరుపతి: తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో మరో వ్యక్తిని సీబీఐ నేతృత్వంలోని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య 10కి చేరింది. నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లు, వారికి సహకరించిన వ్యాపారులను మాత్రమే ఇప్పటి వరకు అరెస్టు చేసిన సిట్.. తాజాగా తితిదే కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ నేతృత్వంలోని సిట్ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. తిరుపతి రుయా ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం సుబ్రహ్మణ్యంను నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్టు సమాచారం.

## కవిత కారుకు చలాన్లు

### పొంటించుకొని పోలీసులు?

**చలాన్లు 16 కానీ వ్యవస్థ మాత్రం మూగబోయిందెందుకు?**



- సామాన్య ప్రజలకే ట్రాఫిక్ రూల్స్..?
- సంపన్నులకు రూల్స్ అవసరం లేదా..?
- ప్రజలకు అవగాహనా కల్పించాల్సిన వాళ్లే తప్పు చేస్తే.. ?
- సామాన్యుడికి మూడు చలాన్లు ఉంటె వాళ్లకు
- ముచ్చెమటలు పట్టించే పోలీసులు ఇప్పుడు ఎక్కడ..?
- ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే కేవలం సంపన్నులకు మాత్రమేనా..?

రాజకీయాల్లో 'ప్రత్యేక హొదా' ఉన్నవారికి చట్టం కూడా ప్రత్యేకంగానే పనిచేస్తోందా?



మిగతాది 2లో

## విద్యార్థుల మాక్ అసెంబ్లీని చూసైనా జగన్ నేర్చుకోవాలి: యనమల



అమరావతి: విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ప్రతిపక్షం ఎలా వ్యవహరించిందో చూసైనా వైకాపా అధినేత జగన్ నేర్చుకోవాలని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు హితవు పలికారు. చిన్న పిల్లలైనా ఎలాంటి తాత్కాలిక, శాశ్వత బహిష్కరణలకు తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని గుర్తుచేశారు.

2లో..

## సికింద్రాబాద్‌లో మెయిన్ రోడ్డు కబ్జా..

## ఎక్కడ కనిపించని పోలీసులు

ట్యాంక్ బండ్ నుండి రాణిగంజ్ వెళ్లే ప్రధాన రోడ్డును పార్కింగ్ కు ఆక్రమించుకున్న వ్యాపారులు..

చూసి చూడనట్టు పోలీసుల తీరు..

రోడ్డు కబ్జాను ఎందుకు ఆపడం లేదు?

బారికేడ్లు ఎవరి అనుమతితో ట్రాఫిక్ పోలీసులు ఎందుకు స్పందించడం లేదు?

ఎన్ని ఫిర్యాదులు వెళ్ళాయి? చర్య ఎక్కడ?


అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

ప్రధాన రోడ్డు కావడంతో అట్టుగా వెళ్లే వాహనదారులకు రోజు నరకయాతనే..

2 లో



# కవిత కారుకు చలాన్లు పాంటించుకొని పోలీసులు?




మొదటి పేజీ తరువాయి

**ఇది కద నిజం, హైదరాబాద్ డెస్క్:**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కూతురు, ఎమ్మెల్సీ కే. కవిత ప్రయాణించే వాహనంపై వరుసగా 16 ట్రాఫిక్ చలాన్లు నమోదైన విషయం వెలుగు చూసింది. వేగం అతిక్రమణతో పాటు కొన్ని ఇతర రూల్స్ ఉల్లంఘనలకు ఈ చలాన్లు విధించినట్లు సమాచారం. కానీ  సామాన్య ప్రజలపై కఠిన చర్యలు తీసుకునే ట్రాఫిక్ వ్యవస్థ కవిత విషయంలో మాత్రం ఎందుకు మౌనం వహిస్తోంది? అన్నది ప్రజల ముఖ్య ప్రశ్నగా మారింది.

### "ప్రత్యేక హోదా" ఉన్నవారికి చట్టం కూడా ప్రత్యేకమా?

ట్రాఫిక్ రూల్స్ అందరికీ సమానమని అధికారులు ఎంత చెప్పినా, సమాజంలో మాత్రం ఇద్దరికి రెండు విధానాలు నడుస్తున్నాయని ప్రజల్లో అభిప్రాయం ప్రస్తుతం వెల్లువెత్తుతోంది. మూడో చలానా దాటితేనే లైసెన్స్ సస్పెన్షన్, భారీ ఫైన్, వాహనం సీజ్ వంటి చర్యలు తీసుకునే పోలీసులు, ఒక వాహనానికి వరుసగా 16 చలాన్లు ఉన్నా నిశ్శబ్దంగా ఉండటం ప్రజాస్వామ్య న్యాయవ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.ప్రతిరోజూ రోడ్లపై ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు వందల మంది సామాన్యులకు పోలీసులు ఫైన్ వేస్తున్నారు. సిగ్నల్ దాటినా హెల్మెట్ లేకపోయినా ట్రిపుల్ రైడింగ్ చేసినా సామాన్యులపై వెంటనే పోలీసులు చర్యలు తీసుకుంటారు. అయితే, ఎమ్మెల్సీ స్థాయి నాయకురాలి వాహనంపై వరుస చలాన్లు నమోదైనా, అదే తీరు, అదే కఠినతరం కనిపించకపోవడం "రూల్స్ నిజంగా అందరికీ సమానమేనా?" అనే సందేహాన్ని ప్రజల్లో గట్టిగా వినిపిస్తున్నాయి.

### అవగాహన కల్పించేవారే రూల్స్‌ను అతిక్రమిస్తే?

%ప్రజలకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాల్సిన స్థానంలో ఉన్న ప్రముఖులు స్వయంగా రూల్స్‌ను అతిక్రమించడం సామాన్యుల్లో అసంతృప్తిని మరింత పెంచుతోంది. ప్రముఖులు తప్పు చేస్తే అది 'అనుకోకుండా' సామాన్యుడు చేస్తే అది కావాలని చేసినట్టు 'నేరం' అవుతుంది? ఈ ద్వంద్వ వైఖరి పౌర హక్కులపై నేరుగా ప్రభావం చూపిస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.

### "ఫ్రెండ్లీ పోలీసింగ్" అంటే కేవలం సంపన్నులకేనా?

తెలంగాణాలో పోలీసులు ప్రచారం చేస్తున్న 'ఫ్రెండ్లీ పోలీసింగ్' పేరిట అందరితో సమానంగా వ్యవహరించాలి. అయితే ప్రజల అభిప్రాయం మాత్రం మరోదే "ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది సంపన్నులకు ఫ్రెండ్లీ, సామాన్యులకు కఠినం" అనే భావన ఇలాంటి సందర్భాల్లో మరింత బలపడుతోంది. ఈ వ్యవహారంపై పోలీసు అధికారుల తీరు ఎలా ఉంటుందో.. కవితపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు.. ఆమె ఉపయోగించే కారును సీజ్ చేస్తారా? లేదో వేచి చూడాలి.

# సికింద్రాబాద్‌లో మెయిన్ రోడ్డు కబ్జా.. ఎక్కడ కనిపించని పోలీసులు

మొదటి పేజీ తరువాయి

**ఇది కద నిజం,హైదరాబాద్:**

ట్యాంక్ బండ్ నుంచి రాణిగంజ్‌కి వెళ్లే ప్రధాన రహదారిని వ్యాపారులు వారి పార్కింగ్ స్థలంగా మార్చేయడంతో వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో రోజువారీగా పెరుగుతున్న రద్దీ, అక్రమ పార్కింగ్‌తో ఇప్పటికే అట్టడుగు స్థాయికి చేరిన ట్రాఫిక్ పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయి. అయితే ప్రశ్న ఏమిటంటే ఇదంతా జరుగుతుంటే అధికారులు ఎక్కడ? ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కనిపించకపోవడమేనా? లేక చూపు చూశామన్నట్టే మూసేయడమేనా? మెయిన్ రోడ్డుపై బారికేడ్లు పెట్టి వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం కేటాయించినట్టుగా ఉన్న దృశ్యాలు స్థానికులను ఎంతగానో ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ప్రధాన రహదారిలో ఇలా పార్కింగ్‌కు స్థలాలు ఆక్రమించుకునే హక్కు ఎవరు ఇచ్చారు? అన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

### పోలీసుల తీరు ప్రశ్నార్థకం

వాహనదారులు హెల్మెట్ లేకుండా తిరిగినా, సిగ్నల్ జంప్ చేసిన  చలాన్లతో వేధించే ట్రాఫిక్ పోలీసులు ఈ అక్రమ పార్కింగ్‌ను మాత్రం ఎందుకు చూడరన్నది పబ్లిక్ ప్రశ్న.పోలీసులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఈ రూట్ లో వెళ్లే అంబులెన్సు కు సైత తప్పని తిప్పలు.. ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తన్నటుగా పోలీసుల తీరు. మెయిన్ రోడ్డు పైనే అంత దర్జాగా బారికేడ్లు పెట్టి మరి వారి వాహనాలను పార్కింగ్ చేస్తుంటే పోలీసుల తీరును వాహనదారులు తీవ్రగంగా తప్పు పడుతున్నారు. ఇకనైనా పోలీసు అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యను తీర్చాలని కోరుకుంటున్నారు.

### ప్రజలకు నరకయాతన

ప్రతి రోజు ఈ మార్గం మీదుగా ప్రయాణించే వాహనదారులు తీవ్రంగా నరకయాతన అనుభవిస్తున్న పరిస్థితి నెలకొంది. రోడ్డంతా బాగా వెడల్పుగా ఉన్నా, వినియోగంలో మాత్రం సగం కూడా అందుబాటులో లేకుండా పోయిందని  ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వసాధారణంగా కొన్ని నిమిషాల్లో దాటాల్సిన మార్గం, ఇప్పుడు గంటల తరబడి పడుతున్నదని వాహనదారులు చెబుతున్నారు. వాహనాలు అతి మెల్లగా కదలడం, ఎప్పుడు ఎక్కడ నిలిచిపోతాయో తెలియని పరిస్థితులు, ఆందోళనతో పాటు అసహనాన్ని పెంచుతున్నాయి. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో పరిస్థితి మరింత దిగజారిపోతుందని, చిన్నపాటి వాహనం తిప్పుకోవడమే సవాలుగా మారిందని వారు అంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా పెద్దగా మార్పు కనిపించలేదని పలువురు అంటున్నారు. "ట్రాఫిక్ జామ్‌లు ఇప్పుడు ఎప్పటిలానే ఉండిపోకుండా, రోజువారీ కష్టంగా తయారయ్యాయి. ఇలా ఉంటే సాధారణ ప్రజలకు ప్రయాణం శ్రమగా కాకుండా యాతనగా మారిపోతోంది" అంటూ వాహనదారులు విసుగ్గా చెబుతున్నారు. తక్షణమే రోడ్డును ఆక్రమించి అక్రమ పార్కింగ్ కు పాల్పడుతున్న వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని దీనితో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ మార్గంలో ప్రయాణం పూర్తిగా సహన పరీక్షగా మారిపోతుందని హెచ్చరిస్తున్నారు.

# బంగాళాఖాతంలో 'దిత్వాహ్' తుపాను.. పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

**మొదటి పేజీ తరువాయి**

నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామకరణం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులుతోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను ట్రింకోమలీ(శ్రీలంక)కి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# బెడిసి కొట్టిన వీరన్న స్కెచ్.. నిందితులను పట్టించిన బొలెరో

**మొదటి పేజీ తరువాయి**

కేసు వివరాలు వెల్లడిస్తున్న గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

కృష్ణవేణి చౌక్ (గద్వాల): బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మాజీ సర్పంచి ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. అంతా రోడ్డు ప్రమాదమని భావించారు. కుటుంబ సభ్యులు మాత్రం ప్రణాళిక ప్రకారం చేసిన హత్య అని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వారం రోజుల్లో కేసును ఛేదించారు. పైకి కనిపిస్తున్నట్లు అది ప్రమాదం కాదని.. రూ.25 లక్షలు సుపారీ ఒప్పందం కుదుర్చుకుని, నెల రోజులు రెక్కీ నిర్వహించి.. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా నిర్ధరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడిని సుపారీ గ్యాంగ్‌తో హత్య చేయించడం జిల్లాలో సంచలనం రేపింది.

కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 21న నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడు ద్విచక్ర వాహనంపై గద్వాల నుంచి సొంతూరు నందిన్నెకు బయల్దేరారు. వెనుక నుంచి వచ్చిన బొలెరో ఆయన్ను బలంగా ఢీకొట్టింది. కొద్ది దూరం వాహనం సహా లాక్కెళ్లింది. ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బొలెరో ముందు భాగంలో బైక్ ఇరుక్కు పోయింది. దీంతో డ్రైవర్ సహా.. అందులో ఉన్నవారంతా పరారయ్యారు. ఈ ఘటనను తొలుత ప్రమాదంగా భావించారు. కానీ, కుటుంబ సభ్యులు మాత్రం ప్రమాదం జరిగిన తీరు చూసి ఉద్దేశపూర్వకంగానే ఢీ కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు వారం రోజుల్లో ప్రమాదం వెనక మిస్టరీని ఛేదించారు.

ప్రత్యేకంగా తయారు చేయించిన బంపర్

హత్య కోసం బొలెరో వాహనానికి  ప్రత్యేకంగా డిజైన్..

ఇది ప్రమాదం కాదని, రూ.25లక్షల సుపారీ కుదుర్చుకుని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా పోలీసులు నిర్ధరించారు. హత్యచేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని తేల్చారు. నందిన్నె గ్రామానికి చెందిన మిల్లు వీరన్న అలియాస్ కురువ వీరన్నకు.. మృతుడు చిన్నభీమ రాయుడికి మధ్య భూ వివాదాలు, రాజకీయ కక్షలు ఉన్నాయి. వీరన్న రైస్ మిల్లులో అక్రమాలపై అధికారులు సోదాలు నిర్వహించి కేసు నమోదు చేశారు. దీంతో చిన్నభీమ రాయుడిపై వీరన్న మరింత కక్ష పెంచుకున్నాడు. ఆయన్ను హత్య చేయించేందుకు కర్నూలుకు చెందిన ఈశ్వరయ్య గౌడ్‌తో రూ.25 లక్షలు సుపారీ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. హత్యచేసి దాన్ని ప్రమాదంగా చిత్రీకరిస్తే నేరం తమపైకి రాకుండా ఉంటుందని ప్రణాళిక రచించాడు.

అందుకోసం కర్నూలు ఆటోనగర్‌లో బొలెరోకు ప్రత్యేకంగా బంపర్ తయారు చేయించారు. ఢీ కొడితే ఎదుటి వ్యక్తి అక్కడికక్కడే మరణించేలా, అదే సమయంలో వాహనానికి, అందులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నెలరోజులు రెక్కీ నిర్వహించారు. నాలుగుసార్లు హత్యాయత్నం చేసినా.. పరిస్థితులు అనుకూలించలేదు. ఈ నెల 21న అదునుచూసి జాంపల్లి బస్టాండ్‌కు సమీపంలో చిన్నభీమ రాయుడు బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టారు. చనిపోయాడని నిర్ధరించుకునే వరకూ బైక్ సహా ఈడ్చుకెళ్లారు. బైక్ ముందు భాగంలో ఇరుక్కుపోవడంతో అక్కడే వదిలేసి పరారయ్యారు. దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు తీగ లాగితే డొంక కదిలింది.

### మిల్లు వీరన్నపై రోడ్డు ప్రమాదం కేసులు?

జోగులాంబ గద్వాల జిల్లాలో సంచలనం రేపిన ఈ కేసులో మిల్లు వీరన్న సహా 10మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. హత్య చేసేందుకు వినియోగించిన బొలెరో, నాలుగు కార్లు, రెండు బైకులు, 11 సెల్‌ఫోన్లు, 13 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. సుపారీ కింద రూ.25 లక్షలకు ఒప్పందం కుదరగా.. రూ.8 లక్షలు ముందుగానే ఇచ్చారు. మరో రూ.8.5 లక్షలు డ్రా చేసి నిందితులంతా వెళ్తుండగా పోలీసులు నిఘా పెట్టి పట్టుకున్నారు. వారి నుంచి ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఐదుగురు గద్వాల జిల్లా వాసులు కాగా.. మిగిలిన నిందితులు కర్నూలుకు చెందిన వాళ్లు. వీరిలో కొందరిపై కేటీ దొడ్డి మండలంలో కేసులు నమోదై ఉన్నాయి. గతంలో మిల్లు వీరన్నపై రోడ్డు ప్రమాదం కేసులున్నాయి. అవి కూడా ప్రమాదాలా? లేక ఉద్దేశపూర్వకంగా చేసిన ఘటనలా? అనేది విచారణ జరపనున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు.

# విద్యార్థుల మాక్ అసెంబ్లీని చూసైనా జగన్ నేర్చుకోవాలి: యనమల

**మొదటి పేజీ తరువాయి**

కనీసం ఇప్పటికైనా జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. సభ వెలుపల మాట్లాడటం కంటే, ప్రజాప్రతినిధిగా సభలో హాజరై చర్చించడం ముఖ్యమని ఇప్పటికైనా తెలుసుకోవాలని సూచించారు. లేదంటే త్వరలోనే అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి సభ నడిపిన విషయం తెలిసిందే.

# ఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్..

**మొదటి పేజీ తరువాయి**



గడువు ముగిసిన వీసాలతో నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరియన్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారంతా ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. పలు ప్రాంతాల్లో భారీగా మాదకద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలోనూ ఈగల్ ఫోర్స్ స్థానిక పోలీసుల సహకారంతో కీలక ఆపరేషన్లు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో డ్రగ్ కింగ్‌పిన్‌లను, సెక్స్ వర్కర్లుగా వ్యవహరిస్తూ డ్రగ్స్ విక్రయించే మహిళలు, మ్యూల్ ఖాతాదారులను గుర్తించింది.

# దివ్యాంగులకూ.. ఎస్సీ/ఎస్టీ లాంటి కఠిన చట్టం అవసరమే!

**మొదటి పేజీ తరువాయి**

దివ్యాంగులను కించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా  సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది.

ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణత (ఎస్ఎంఏ)తో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు.

రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సుర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరు? అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.ఐ

### ఆన్‌లైన్ కంటెంట్‌పై ఎవరో ఒకరు బాధ్యత తీసుకోవాలిగా..!

**మొదటి పేజీ తరువాయి**

దిల్లీ: ఆన్‌లైన్ కంటెంట్ నియంత్రణపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్ పై ఎవరో ఒకరు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. వ్యక్తులు సొంతంగా ఛానళ్లు ప్రారంభించి.. ఆ తర్వాత బాధ్యతారాహిత్యంగా ఉండటం వింతగా ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్  అన్నారు. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా కేసు విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారం గురించి ప్రశ్నించి ప్రముఖ యూట్యూబర్ రణవీర్ అలహాబాదియా వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన కేసుపై సుప్రీంకోర్టు  గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. "ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశమే కాదు. సామాజిక మాధ్యమాల్లో యూజర్లు జనరేట్ చేస్తోన్న కంటెంట్‌లోని లోపాలు ఎత్తిచూపుతోంది. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అనేది ఓ అమూల్యమైన హక్కు. అయితే దాన్ని వక్రీకరించడం సరికాదు" అని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ.. "ఇది అసలు సమస్య. 'నేను సొంతంగా ఓ ఛానల్‌ను క్రియేట్ చేశాను. అందువల్ల ఎవరికీ జవాబుదారీగా ఉండను' అన్న సంకేతాలు వెళుతున్నాయి. ఇది సరికాదు. ఆన్‌లైన్ కంటెంట్ విషయంలో ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. "దేశ వ్యతిరేక కంటెంట్ ఉన్నప్పుడు.. క్రియేటర్ దానికి బాధ్యత వహిస్తారా? ఇలాంటి సందర్భాల్లో ప్రతిస్పందించేందుకు సమయం ఉండట్లేదు. అసభ్యకర కంటెంట్‌ను అప్‌లోడ్ చేసినప్పుడు.. అధికారులు చర్యలు తీసుకునేలోపే అది వైరల్‌గా మారుతుంది. లక్షల మంది  దాన్ని వీక్షిస్తున్నారు. అలాంటప్పుడు దీన్ని ఎలా నియంత్రిస్తారు?" అని ధర్మాసనం ప్రశ్నించింది.

ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పుడు ఎందుకు ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది. వినియోగదారులు సృష్టించిన సోషల్ మీడియా కంటెంట్‌ను నియంత్రించేలా నిబంధనలను తీసుకురావడానికి కేంద్రానికి నాలుగు వారాల గడువు ఇస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది.

# ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు

**మొదటి పేజీ తరువాయి**

అని ప్రశ్నించింది. ఓటర్ల జాబితాలకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో 'సర్' కసరత్తుపై ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా పౌరసత్వానికి ఆధార్ ప్రూఫ్ కాదని స్పష్టం చేసింది. 'ఆధార్ సామాజిక సంక్షేమ ప్రయోజనాలు అందరికీ చేరేలా చూసుకోవడానికి ఏర్పాటుచేసింది మాత్రమే. రేషన్ కోసం ఆధార్ పొందిన వ్యక్తిని.. ఓటర్‌ను చేయాలా? విదేశాలకు చెందినవారు ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే.. వారికి కూడా ఓటు హక్కు కల్పించాలా?' అని ధర్మాసనం ప్రశ్నించింది. ఓటరు నమోదు ఫారం-6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధరించుకునే అధికారం ఈసీకి ఉందని తేల్చి చెప్పింది.

కొంతమంది పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందన్నారు. వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇక, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఈసీని కోరింది.

# కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు:

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలనేది తమ ప్రణాళిక అని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి  అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హిల్ట్ పాలసీ ఎన్నో రకాలుగా ప్రయోజనకరమని పేర్కొన్నారు. దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని.. దాన్ని సంక్షేమ, అభివృద్ధి పనులకు ఉపయోగిస్తామని వివరించారు.

" ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది. కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. విభజన చట్టం ప్రకారం నిర్మించాల్సిన విద్యుత్ ప్లాంట్ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని కాలం చెల్లిన పద్ధతిలో గత ప్రభుత్వం చేపట్టింది. సబ్ క్రిటికల్ పద్ధతి వల్ల ఆర్థికంగా, పర్యావరణం పరంగా తీవ్రమైన నష్టం. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా భారంగా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి చేసిన విద్యుత్ కొనుగోళ్లలోనూ అవకతవకలు జరిగాయి. ఇంకా మంజూరు చేయని, నిర్మాణం జరగని విద్యుత్ ప్లాంట్‌లో అవినీతి ఎలా జరుగుతుంది" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

రామగుండం, పాల్వంచ, మక్తల్‌లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం వెనుక.. దాదాపు రూ.50 వేల కోట్ల స్కామ్ దాగి ఉందని భారత రాష్ట్రసమితి నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.

# డిజిటల్ మీడియాకు కూడా అక్రిడిటేషన్

# వర్కింగ్ జర్నలిస్టులుగా కేంద్ర గుర్తింపు

**– తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు**



ఇది కథ నిజం న్యూస్

పాత్రికేయుల నిర్వచనాన్ని కేంద్ర ప్రభుత్వం విస్తరించింది. ఇప్పటి వరకు ప్రింట్ మీడియాకే పరిమితమైన వర్కింగ్ జర్నలిస్ట్ హోదాలోకి డిజిటల్ మీడియా, వెబ్ పోర్టల్స్, టీవీ న్యూస్, రేడియో జర్నలిస్టులు కూడా అధికారికంగా చేర్చబడ్డారు. దీంతో ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా రంగంలో పనిచేసే లక్షలాది పాత్రికేయులు కార్మిక చట్టాల పరిధిలోకి వచ్చారు. ఈ చారిత్రక నిర్ణయం ఐఎఫ్డబ్ల్యూజే, టీజేయు పోరాటాల ఫలితమని సంఘాలు పేర్కొన్నాయి. ఐఎఫ్ డబ్ల్యు జే జాతీయ అధ్యక్షులు మల్లికార్జునయ్య, సెక్రటరీ జనరల్ పరమానంద్ పాండే, అలాగే తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఈ నిర్ణయంపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి వారు ధన్యవాదాలు తెలిపారు. డిజిటల్ మీడియా, టీవీ, రేడియో పాత్రికేయులను కూడా వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించడం వల్ల పాత్రికేయ రంగం మొత్తం విస్తృత రక్షణలోకి వచ్చింది. ఇప్పటి వరకు వార్తాపత్రికలు, ప్రింట్ మీడియా, వార్తా సంస్థలకు మాత్రమే పరిమితమైన వర్కింగ్ జర్నలిస్ట్ నిర్వచనం ఇప్పుడు మూడు కొత్త విభాగాలను కూడా కలుపుకుంది. దీంతో ఆన్‌లైన్ పోర్టల్స్, ఎలక్ట్రానిక్ మీడియా, రేడియో స్టేషన్లలో పనిచేసే జర్నలిస్టులందరికీ అధికారిక గుర్తింపు లభించింది. నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు అమలు కావడంతో జర్నలిస్టులకు పలు హక్కులు చట్టబద్ధం అయ్యాయి. వేజ్ కోడ్ ద్వారా కనీస వేతనం, సకాలంలో జీతం, బోనస్, అలవెన్సులు వంటి హక్కులు స్పష్టత చెందాయి. సోషల్ సెక్యూరిటీ కోడ్ ద్వారా ఈపీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, మెటర్నిటీ బెనిఫిట్స్ వంటి సౌకర్యాల అర్హత పెరిగింది. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ ద్వారా అన్యాయంగా తొలగింపులు, వివాద పరిష్కార విధానాల పై రక్షణ లభిస్తుంది. సురక్షిత పనివాతావరణానికి సంబంధించిన నిబంధనలు కూడా అమలులోకి వచ్చాయి. ఐఎఫ్డబ్ల్యూజే మరియు టి జే యు ఎన్నేళ్లుగా డిజిటల్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు చట్టపరమైన స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ పోరాటం చేస్తున్నాయి. పలు లేఖలు, ధర్నాలు, చర్చలు, పార్లమెంటరీ కమిటీలకు సూచనలు వంటి చర్యలు ఈ మార్పుకు పునాది వేశాయి. ఈ నిర్ణయం వల్ల వేతనాలు, కాంట్రాక్టులు, పని గంటలు, ఏమాత్రం భద్రత లేని రిస్క్ రిపోర్టింగ్‌లలో కూడా నియమాలు బలపడతాయి. ఛానెల్లు, డిజిటల్ పోర్టల్స్ ఇష్టారీతిలో కాంట్రాక్టులు పెట్టడం కష్టమవుతుంది. పాత్రికేయ యూనియన్ల బలం కూడా పెరుగుతుంది. అయితే అమలు విషయంలో ఇంకా కొన్ని సవాళ్లు ఉన్నాయని నిపుణుల అభిప్రాయం. రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధిత నియమాలు తీసుకురాగానే అసలు ప్రయోజనం అందుతుందని వారు చెబుతున్నారు. డిజిటల్ మీడియాలో ఇంటర్న్, ఫెలో, ఫ్రీలాన్స్ విధానాలపై స్పష్టత అవసరం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఈ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని టీజేయూ పేర్కొంది. డిజిటల్ మీడియా జర్నలిస్టులు సంఘటితమై హక్కుల సాధన కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చింది.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవంలో

# పాల్గొన్న బేరీ రామచంద్ర యాదవ్





ఇది కథ నిజం న్యూస్

ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ బృందం మరియు బిసి నాయకులు కార్యకర్తలు అభిమానులు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ ని స్పీకర్ గడ్డం ప్రసాద్ తన చాంబర్లో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. బుధవారం 26 నవంబర్ న నవీన్ యాదవ్ ని ఎమ్మెల్యేగా ప్రమాణం స్వీకారం చేయించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ చాంబర్లో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు , జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , మంత్రులు శ్రీధర్ బాబు, అజహారుద్దీన్ మరియు నవీన్ నాన్న చిన్న శ్రీశైలం యాదవ్ సమక్షంలో నవీన్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడంజరిగింది .అనేకమంది ప్రజానీకం, అభిమానుల మధ్య ప్రమాణస్వీకారం కు వెళ్లిన నవీన్ కుమార్ యాదవ్ అభిమానుల ఉద్దేశించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ నాపై విశ్వాసంతో , నమ్మకంగా అత్యధిక భారీమెజార్టీతో గెలిపించినందుకు జూబ్లీహిల్స్ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ జూబ్లీహిల్స్ ప్రజానీకానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అభివృద్ధి ఏ రకంగా జరగాలో అందరి ప్రజలతో చర్చించుకుంటూ పెద్దల సహకారంతో సేవా భావంతో ముఖ్యంగా పేదలకు దగ్గరగా వెళ్లి సేవ చేస్తానని ప్రమాణ పూర్వకంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్న శ్రీశైలం యాదవ్ నవీన్ తండ్రి మరియు బేరి రామచంద్ర యాదవ్ ఎంతోమంది పెద్దలు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూమన్న శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించడం జరిగింది . ముఖ్యంగా అసెంబ్లీ నుండి గాంధీభవన్ వరకు జరిగిన ఊరేగింపులో అన్ని బీసీ సంఘాలు బిసి కుల సంఘాలు వారితో పాటు బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ బీసీలందరినీ కూడా పరిగణలోకి తీసుకోవాలని గాంధీ భవన్లోకి పంపించడం జరిగింది. కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ కార్యాలయ ప్రాంగణమంతా బాణసంచా పటాకాలు కాలుస్తూ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని గాంధీభవన్లోకి ఆహ్వానించడం గొప్ప విశేషం. బీసీ నాయకులంతా జూబ్లీహిల్స్ లో మా బీసీ నాయకుడు ముద్దుబిడ్డ నవీన్ యాదవ్ గెలుపు బీసీలకు ఊపు ఉత్సవాన్ని ఇచ్చింది అని కొనియాడుతూ,బీసీ లో ఐక్యత వర్ధిల్లాలి బీసీల ఉద్యమం విజయవంతం కావాలి జై బీసీ బీసీల రాజ్యం కావాలి బహుజన రాజ్యమే ముఖ్య ఉద్దేశంతో ముందుకు.... ముందుకు ...గట్టి నినాదాలతో జై కొడుతూ అభినందిస్తూ నవీన్ యాదవ్ కు అందరూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది గాంధీభవన్ ప్రాంగణమంతా బీసీ జిందాబాద్ నవీన్ యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలి బీసీల రాజ్యమే ఏకైక మార్గం ఏకైక బాట అని ప్రతి ఒక్కరు నినదించడం కన్నుల పండుగలాగ కనబడింది ఇందులో బీసీ ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్ తో పాటు అన్న చిన్న శ్రీశైలం యాదవ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు భూమన యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ హరికృష్ణ చారి, కనక చారి , రాజు బట్రాజు శేరిలింగంపల్లి, కూకట్పల్లి, కెపిహెచ్బి, కెపిహెచ్‌బి నాగరాజు యాదవ్ బృందం,అనేక మంది బీసీ నాయకులు వెంకటయ్య చేవెళ్ల కృష్ణ యాదవ్, కందాడ ఎంపీపీ రవీందర్ యాదవ్, శ్రీపురం హరికృష్ణ చారి బిసి సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ, బటరాజుల సంఘం బంటు రాజు వెంకటసుబ్బయ్య, అభిమానులు పాల్గొని ప్రమాణ స్వీకార ఊరేగింపు జయప్రదం చేయడం జరిగింది.

# సమన్వయంతో పని చేస్తేనే అభ్యర్థుల విజయం తేలికవుతుంది : ఎమ్మెల్యే జారే

ఇది కథ నిజం న్యూస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గ్రామపంచాయతీ ఎన్నికలు వచ్చే నెల 11, 14, 17 తేదీలలో జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని చంద్రుగొండ మండలంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నాయకులతో సమావేశమైనారు. మరియు అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందేలా చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును వివరించాలని సూచించారు. అభ్యర్థుల విజయమే గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

ఇది కథ నిజం న్యూస్





గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్లో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మేనులో భాగంగా బగారా అన్నం, తోటకూర పప్పు వండినట్లుగా వంట సిబ్బంది తెలుపగా ఆహారపదర్థాలను తనిఖీ చేశారు. బాగరా అన్నం నాణ్యత సరిగ్గా లేనందున వంట సిబ్బంది పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు ఇలాగే పెడుతున్నారా అని బాగారా అన్నం లో ఎలా చేస్తారో తెలీదా అని మండిపడ్డారు. పిల్లలకు పౌష్టికాహారం అందించకుండా విధులు ఎలా నిర్వహిస్తున్నారని ప్రిన్సిపల్ మరియు ఫుడ్ చెకింగ్ టిచర్ పైన మండిపడ్డారు. కామన్ డైట్ మెనూ పాటించాలని రోజు మధ్యాహ్న భోజన వంట ప్రక్రియను పర్యవేక్షణ చెయ్యాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఏ తరగతి, ఆహారం ఎలా ఉంది, నిన్న - నేడు ఏం తిన్నారు, రుచి ఎలా ఉంది అని విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. ఆహారం కడుపునిండా తినాలని అప్పుడే శారీరకంగా బలంగా ఉంటారని పిల్లలకు సూచించారు. చదువు, ఆహారం విషయంలో ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

# బీసీల హక్కులను కాలరాస్తున్న బీజేపీ మరియు రేవంత్ సర్కార్..... సిందం శ్రీకాంత్

ఇది కథ నిజం న్యూస్



కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు విద్యా ,ఉపాధి, కాంట్రాక్ట్, మరియు రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి, ఉద్దేశపూర్వకంగానే రాజ్యాంగ సవరణ దిశగా ప్రయత్నాలు చేయకుండా చెల్లని జీవో మరియు ఆర్డినెన్స్ ద్వారా 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటూ బిసి వర్గాలని మోసం చేశారని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మరియు న్యాయవాది సిందం శ్రీకాంత్ ఆరోపించారు. ఇప్పుడు అది చాలా అన్నట్టుగా ఇంకొక అడుగు ముందుకు వేసి ఇప్పుడు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా, విడుదల చేసిన నోటిఫికేషన్ లో, ఇప్పుడు అమల్లో ఉన్నటువంటి 25 శాతం కోట అమలు చేయకుండా కేవలం 17.08 శాతం సీట్లు మాత్రమే బీసీలకు కేటాయించి అన్యాయం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం పైసాచికంగా వ్యవహరిస్తుందని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న బీసీలనీ ముఖ్యమంత్రిని చేస్తాం,మేము పక్షపాతి అని సొంత డబ్బా కొట్టుకునే బిజెపి పార్టీ నోరు మెదపట్లేదని శ్రీకాంత్ ప్రశ్నించారు, రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు ఉన్న ఏమాత్రం ఉపయోగం లేదు అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు న్యాయంగా రావాల్సిన కోటాను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, లేని పక్షంలో ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రజలు సరియైన గుణపాఠం చెప్తారని ఆయనే హెచ్చరించారు.

# ఘనంగా మితాన్ష్ వర్మ జన్మదిన వేడుకలు



ఇది కథ నిజం న్యూస్

మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్లో ములకలపల్లి చెందిన భాస్కరని అయ్యప్ప రాజు కుమారుడు మితాన్ష్ వర్మ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరాటి రమేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోటి కాంతుల చిరునవ్వులతో, భగవంతుడు మీకు నిండు నూరేళ్ళు ఇవ్వాలని మీరు ఎప్పుడూ సంతోషంగా ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్దం దీపక్, అనుముల సాయి, నుపా రవిచంద్ర, ఇమాన్యుల్, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలని శేరిలింగంపల్లి తహసీల్దార్ కి లిఖిత పూర్వక పిర్యాదు

ఇది కథ నిజం న్యూస్

ఖానామేట్ సర్వేనెంబర్ 41/ 12 41/13. ప్లాట్ నెంబర్ 7. 8.9 సుమారు 600 గజాల ప్రభుత్వ అసైన్డ్ ల్యాండ్. లో అక్రమంగా మూడు ఫ్లోర్లు స్లాబ్లు వేసి నిర్మిస్తున్నారు.ప్రభుత్వ భూమిలో. యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్స్ కబ్జాలు చేసి బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే అటువైపు కన్నెత్తి కూడా చూడని అధికారులు. ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్నటువంటి నిర్మాణాలను ఆపి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని.. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని శేరిలింగంపల్లి తహసిల్దార్ కి గురువారం రోజు స్థానికులు సయ్యద్ కరీం బృందం తదితరులు లిఖిత పూర్వక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే పనులను ఆపకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమం చేపడతాం అని స్థానికులు ఈ సందర్భంగా తెలియజేశారు



## సొంత గూటికి మాజీ జడ్పీ టి సి ఆంజనేయులు..



ఇది కథ నిజం న్యూస్

హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన పొట్లచెరువు ఆంజనేయులు మాజీ జెడ్పీ టి సి సొంత గూటికి) బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఆయన తన అనుచరులతో కలిసి గురువారం హైదరాబాద్, మాదాపూర్ లో మాజీ మంత్రి హరీష్ రావు,నర్సాపూర్ ఎమ్మెల్యేసునీతా లక్ష్మారెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు.హరీష్ రావు వారికి పార్టీ కండువా లు వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాసాల మాజీ సర్పంచి సత్యనారాయణ గౌడ్,మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు,నరసింహ రెడ్డి,కొన్నా ల నరసింహ రెడ్డి,కాసాల మాజీ సర్పంచి రాం రెడ్డి,ఇబ్రాహీం కిషోర్,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

## నా మానేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్..

ఇది కథ నిజం న్యూస్



హత్నూర మండలం లోని పలు నామినేషన్ కేంద్రాలను గురువారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బోర్పట్ల, కాసాల,దౌల్తాబాద్, హత్నూర తదితర గ్రామాలలో నీ నామినేషన్ కేంద్రాలను సందర్శించి కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని స్తానిక ఎస్సై శ్రీధర్ రెడ్డి కి సూచించారు. స్తానిక ఎన్నికల్లో బాగంగా హత్నూర మండలంలోని ఆయా నామినేషన్ కేంద్రాలను సందర్శించి , కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.శాంతి భద్రత ల విషయంలో నామినేషన్ కేంద్రాలకు 100మీటర్ల దూరంలో వాహనాలు నిలపాలని సూచించారు.కేంద్రాల వద్ద సబ్ ఇన్స్పెక్టర్ స్తాయి అధికారిని ఏర్పాటు చేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

## హత్నూర మండలంలో జోరుగా నామినేషన్ల ప్రక్రియ



ఇది కథ నిజం న్యూస్

సంగారెడ్డి జిల్లాలోని మొదటి విడత ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుంది. మొదటి విడత మండలాల్లో ఉన్న హత్నూర మండలంలో నామినేషన్ల ప్రక్రియ స్పీట్ అందుకుంది. ఈరోజు మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు, వాడు మెంబర్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. వీటిలో గ్రామపంచాయతీ సర్పంచ్ నామినేషన్లు 20 మంది వేయగా, వార్డ్ మెంబర్ అభ్యర్థులు 29 మంది అభ్యర్థులు వేశారని అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే దౌల్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీకి హత్నూర మాజీ ఎంపీపీ సతీమణి అయిన వాయిలాల సంగీత సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

## పొదల్లో వదిలిన శిశువు

- స్థానికులు గమనించి పిర్యాదు

ఇది కథ నిజం న్యూస్

గజ్వేల్ రాజిరెడ్డి పల్లి ప్రాంతంలోని స్థానిక గ్రామంలో జరిగిన హృదయ విదారక ఘటనగా బొమ్మ భార్గవి భర్త స్వామి భార్య ఒక చిన్న శిశువును పొదల్లో పడేయడం జరిగింది. ఆ ప్రాంతంలోనే వెళ్తున్న స్థానికులు అనుమానం వచ్చి మూటను విప్పి చూడగా లోపల శిశువు ఉన్నట్లు గుర్తించారు.స్థానికులు వెంటనే ఆ శిశువును బయటకు తీసి చూడగా మృతి చెందిన ఆడ శిశువుగా గుర్తించారు



# సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి





ఇది కథ నిజం న్యూస్

2 వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 మొదటి విడత నామినేషన్ ప్రక్రియలో భాగంగా గజ్వేల్, జగదేవ్ పూర్ మండలాల్లో అక్కారం, జగదేవ్ పూర్, గొల్లపల్లి క్లస్టర్లలో నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గజ్వేల్ మండలంలోని అక్కారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కారం క్లస్టర్ లో అక్కారం, శ్రీ గిరిపల్లి, ధాతర్ పల్లి గ్రామాల నామినేషన్ స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు.జగదేవ్ పూర్ మండలకేంద్రంలోని జగదేవ్ పూర్ గ్రామపంచాయతిలో నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జగదేవ్ పూర్ క్లస్టర్ లో జగదేవ్ పూర్, పీర్లపల్లి, ధర్మారం గ్రామాల నామినేషన్ స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు. జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామపంచాయతిలో నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గొల్లపల్లి క్లస్టర్ లో గొల్లపల్లి, కొండాపూర్, దౌలాపూర్ గ్రామాల నామినేషన్ స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఈ నామినేషన్ ప్రక్రియను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికలకు ఈనెల 25 సాయంత్రం షెడ్యూల్ ప్రకటన చేసింది. మన జిల్లాలో 3 విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. మొదటి విడతలో దౌల్తాబాద్, రాయపోల్, మార్కుక్, ములుగు, గజ్వేల్, జగదేవ్ పూర్, వర్గల్ మండలాలలో 163 గ్రామపంచాయతీ లు 1432 వార్డులకు 44 క్లస్టర్ లలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది. స్టేజి 1 స్టేజి 2 అధికారులను ఎంపిక చేసి వారికి శిక్షణ అందించడం జరిగిందని నామినేషన్లు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించడం జరుగుతుంది. నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతి 3 రోజుల పాటు మొదటి నామినేషన్ స్వీకరించడం జరుగుతుంది. నామినేషన్ ప్రక్రియకు ఆయా మండల ఎంపిడిఓ లు ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని ఆయా క్లస్టర్ లలో అన్ని సౌకర్యాలు అందించామని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతిదీ క్షుణ్ణంగా తనికి చేశాకే స్లిప్ అందజేయాలని స్టేజ్ 1, 2 అర్ఓ లను ఆదేశించారు. నామినేషన్ అభ్యర్థులకు సహాయం కోసం అన్ని క్లస్టర్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశాం. క్లస్టర్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో మార్కింగ్ చేసి ముగ్గురిని మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతించాలని క్లస్టర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు గట్టి బందోబస్తు నిర్వహించాలని తెలిపారు.కలెక్టర్ వెంట ఆయా మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# అంకితభావంతో ప్రమాణ స్వీకారం చేసిన మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు





- రమేష్ నాయుడు ఎంపికతో తెలుగు తమ్ములలో ఉత్సాహం

ఇది కథ నిజం న్యూస్

సుండుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా చప్పిడివాళ్ళ పల్లెకు చెందిన చప్పిడి రమేష్ నాయుడును అధిష్టానం బుధవారం రాత్రి ఎంపిక చేసింది దీంతో ఆయన అభిమానులు అర్ధరాత్రి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు అలాగే మండల జనరల్ సెక్రెటరీగా బాగంపల్లి కు చెందిన మైనార్టీ నాయకుడు యూసుఫ్ నుఎంపిక చేశారు.గురువారం రాజంపేట ఏ బి చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు రాజంపేట ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు పరిశీలకులు చిట్టిబాబు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు మాట్లాడుతూ తన తండ్రి మాజీ సర్పంచ్ గా తల్లి మాజీ ఎంపీటీసీ గా రాజకీయ వారసు లుగా తన అన్న మహేష్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి కష్ట కాలంలో పనిచేసి గుర్తింపు తెచ్చుకున్నామని ప్రజల విశ్వాసంతో అధిష్టానం మద్దతుతో తనకు ఈ మండల అధ్యక్షపదవి వరించిందని దీంతో తన బాధ్యత మరింత పెరిగిందని తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసి ప్రతి కార్యకర్తకు న్యాయం చేసి పార్టీని ప్రతిష్ట చేస్తానని అలాగే నాకు మద్దతు తెలిపిన టిడిపి నాయకులకు మండల ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తానని తెలిపారు. ప్రమాణ స్వీకారానికి భారీగా తరలి వెళ్లిన సుండుపల్లి టిడిపి శ్రేణులు తన సోదరుడు మహేష్ నాయుడు తో కలిసి రాజంపేట లో ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక వాహనాలలో బాణసంచా కాలుస్తూ భారీగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు చప్పిడి అభిమానులు తరలివెళ్లారు 14............

# నూతన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సత్యం శ్రీరంగం

ఇది కథ నిజం న్యూస్



" డీసీసీ అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన తోటకూర వజ్రష్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం." " జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ తో కలిసి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తాం - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన తోటకూర వజ్రష్ యాదవ్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందించి శు భాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత లోపేతమవుతుందని పార్టీ కార్యకలాపాలు ప్రజలకు మరింత చేరువవుతాయని విశ్వసిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా పార్టీ ప్రతిష్ఠమైన ప్రజా వ్యూహాలతో ముందకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కెపిహెచ్బి డివిజన్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, బోయిన్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మీ, ఫతేనగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ వేణి, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, ఐఎన్ టియూసి నాయకులు నరసింహ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకన్న, తూము కొండల్, జిబిన్, పవన్, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.